

# వెన్నెల - 1

# తెలుగు వాచకం

## ఆరో తరగతి

(ఇతర మాధ్యమాల వారికోసం )

Free

రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# తెలంగాణ రాష్ట్ర చిహ్నాలు




రాష్ట్ర అధికార ముద్ర



రాష్ట్ర జంతువు 'జింక'



రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'



రాష్ట్ర వృక్షం 'జమ్మిచెట్టు'



రాష్ట్ర పుష్పం 'తంగేడుపువ్వు'

# బొమ్మలు చూసి కథ చెప్పండి.

1



2



3



4



SCERT TELANGANA

# వెన్నెల - I

## తెలుగు వాచకం (ఇతర మాధ్యమాల వారికోసం)

## ఆరో తరగతి

### సంపాదకమండలి

**డా॥ నందిని సిధారెడ్డి,** అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్.

**ఆచార్య ఎస్.వి.సత్యనారాయణ,** ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య,** ప్రధానాచార్యులు, ఆర్ట్స్ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయవిద్య కళాశాల, వరంగల్.

### సమన్వయం, విషయనిపుణులు

**డా॥ ఎం.రమాదేవి**
ఉపన్యాసకురాలు,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**సువర్ణ వినాయక్,**
ప్రధానోపాధ్యాయుడు, తెలుగు పాఠ్యపుస్తకాల కో-ఆర్డినేటర్,
ప్రా.పా., కన్నాల, మంథని (మం),
పెద్దపల్లి జిల్లా.

**చిత్రాలు :**
1) **కూరెళ్ల శ్రీనివాస్,** ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా. కుర్మేడు, నల్లగొండ జిల్లా.
2) **ఉత్తమ్,** చిత్రకారుడు, కార్టూనిస్టు, స్టార్ ఫీచర్స్, హైదరాబాద్.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**బి. శేషుకుమారి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**పి.వి.శ్రీహరి**
అదనపు సంచాలకులు,
సమగ్ర శిక్షా అభియాన్,
తెలంగాణ, హైదరాబాద్.

**ఎస్. వెంకటేశ్వర శర్మ**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

**"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"**

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2016*
*New Impression 2017*
*Revised Version 2018, 2019*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# ముందుమాట

ప్రజల ఆకాంక్షలకనుగుణంగా తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2వ తేదీన ఆవిర్భవించింది. మన సంస్కృతి, మన సాహిత్యం , మన చరిత్ర, మన వైభవం గురించి పిల్లలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. తెలుగు-ప్రజల భాష. ప్రజల దైనందిన వ్యవహారాల్లో తెలుగు భాషావినియోగం తప్పనిసరి. తెలంగాణలో నివసిస్తున్నవారందరూ తెలుగు భాషలో పట్టు సాధించాలి. తెలంగాణలో తెలుగు మాతృభాషగా కలిగినవారితోపాటు ఉర్దూ, కన్నడం, మరాఠి, గుజరాతీ, తమిళంతో పాటు ఎన్నో గిరిజన భాషలు మాతృభాషగాగల వారు నివసిస్తున్నారు. వీరందరూ తెలుగును తప్పనిసరిగా నేర్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెలుగును తప్పనిసరి బోధనాంశంగా నేర్పాలని 2018 మార్చిలో చట్టాన్ని చేసింది. 2018-19 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును విధిగా బోధించడం కోసం ఇతర మాధ్యమాలకు చెందిన, ఇతర మాతృభాషల విద్యార్థులను దృష్టిలోపెట్టుకొని సరళమైన తెలుగువాచకాన్ని రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం ఈ వాచకం రూపొందింది.

పిల్లలందరికీ జన్మతః భాషను నేర్చుకునే సామర్థ్యం ఉన్నదని భాషాశాస్త్రవేత్తలు తమ పరిశోధనల ద్వారా నిరూపించారు. ఏకకాలంలో ఒకటి కంటే ఎక్కువ భాషలను నేర్చుకొని వినియోగించే సామర్థ్యం పిల్లలందరికీ ఉంది. ఏ భాషకైనా సంక్లిష్టమైన నియమాలు, కట్టుబాట్లు ఉన్నా, తమ పరిసరాలలో అర్థవంతమైన, సందర్భోచిత సన్నివేశాలలో భాగస్వాములైన పిల్లలు తమకున్న భాషాసామర్థ్యాన్ని వినియోగించుకుని, పిల్లలందరూ భాష(ల)ను అత్యంత సహజంగా, సులువుగా ఆయా భాషల్లో తమ భాషా వ్యవహారాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రాథమికోన్నత స్థాయిలో పిల్లలు వారి వారి మాతృభాషా సామర్థ్యాలతో 6వ తరగతిలోకి ప్రవేశిస్తున్నారు. వీరికి మొదట తెలుగు భాషను పరిచయం చేయాలి, అనగా విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం నేర్పాల్సి ఉంటుంది. ఆ తదుపరి చదువడం, రాయడం నేర్పాల్సి ఉంటుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని 'వెన్నెల-1' అనే పేరుతో ఆరో తరగతికి ఈ పాఠ్యపుస్తకాన్ని రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ రూపొందించింది. ఈ వాచకంలో నాలుగు విభాగాలున్నాయి. మొదటి విభాగంలో పిల్లలు విని ఆనందించడానికి 'అమ్మ', 'నాన్న', 'మనమంతా ఒక్కటే' గురించి అభినయ గేయాలు, 'నీతి పద్యాలు' ఉన్నాయి. రెండో విభాగంలో పిల్లలు మాట్లాడడానికి వీలుగా దైనందిన జీవితానికి చెందిన సన్నివేశ చిత్రాలున్నాయి. వీటి ద్వారా పిల్లలతో తమ గురించి, కుటుంబం గురించి, పండ్లు, పూలు, కూరగాయలు, తినుబండారాలు, పక్షులు, జంతువులు, ఇంట్లో వస్తువులు, చిత్ర కథ మొదలగువాటి ద్వారా మాట్లాడించవచ్చు. మూడో విభాగంలో పిల్లలు చదువడం అభ్యాసం చేయించడానికి బొమ్మలు-పదాలు, వర్ణమాల, పదాలున్నాయి. నాలుగో విభాగంలో పిల్లలు అర్థవంతంగా చదువడం, రాయడం నేర్చుకోవడానికి సన్నివేశ చిత్రాలతోకూడిన అభినయ గేయాలున్నాయి. ప్రతి పాఠంలో భాషా సామర్థ్యాలను, ఆశిస్తున్న అభ్యసన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని అభ్యాసాలను చేర్చారు. ఇది వాచకంగా, అభ్యాస పుస్తకంగా కూడా ఉపయోగపడుతుంది.

ఆరో తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా ఈ వాచకం ప్రారంభంలో ఉంది. ఇది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మార్గదర్శిగా ఉంటుంది. ఉపాధ్యాయులు ఈ వాచకాన్ని అర్థవంతంగా, సమర్థంగా ఉపయోగించడానికి వీలుగా 'ఉపాధ్యాయులకు సూచనలు' ఉన్నాయి. ఆరో తరగతిలో తెలుగునేర్చుకునే పిల్లలు సంవత్సరాంతానికి తెలుగును విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం, సరళగుణింత పదాలు చదువడం, రాయడం వంటివి చేయగలగాలి. వీటిని సాధించడానికి ప్రతి పాఠంలోను వినడం, మాట్లాడడం, చదువడం, రాయడం, సృజనాత్మకత అనే పేర్లతో అభ్యాసాలు ఉన్నాయి.

మాతృభాషను బోధించుటకన్నా పిల్లలకు ఇతర భాషను నేర్పడంలోనే ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువ. కాబట్టి తప్పనిసరిగా పిల్లలచేత మాట్లాడించడం, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి వీలైనంతమేరకు వాళ్ల మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేట్లు, స్వేచ్ఛగా మాట్లాడే భాషావాతావరణాన్ని కల్పించాలి. అందుబాటులోని బాలసాహిత్యాన్ని పిల్లలచేత చదివించాలి.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనకోసం దిశా నిర్దేశం చేసిన గౌరవ ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖామాత్యులు **శ్రీ కడియం శ్రీహరి** గారికి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి **శ్రీమతి రంజీవ్ ఆర్. ఆచార్య** గారికి, సంపాదకమండలి సభ్యులకు ధన్యవాదాలు. దీని రూపకల్పనలో విషయనిపుణులుగా సేవలందించిన భాషావిభాగ ఉపన్యాసకురాలు డా|| ఎం.రమాదేవి గారికి, కో-ఆర్డినేటర్ శ్రీ సువర్ణ వినాయక్ ప్రధానోపాధ్యాయులు గారికి, పాల్గొన్న ఉపాధ్యాయులు, చిత్రకారులు, డి.టి.పి., లేఔట్ చేసిన వారికి అభినందనలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్ అభ్యసనానికి అవసరమైన పాటవాన్ని, సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 18-06-2018
స్థలం : హైదరాబాద్.

సంచాలకులు
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

SCERT TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- ❖ ఈ వాచకాన్ని బోధించడానికి ముందు 'ఉపాధ్యాయులకు సూచన'ల ఆధారంగా సాధించాల్సిన సామర్థ్యాలను, అభ్యసనా ఫలితాలను చదివి అర్థం చేసుకోవాలి. పాఠాలను పరిశీలించి ప్రణాళిక రూపొందించుకొని బోధన ప్రారంభించాలి.
- ❖ ఈ పాఠ్యపుస్తకంలో నాలుగు విభాగాలున్నవి. మొదటి విభాగంలో పిల్లలకు తెలుగు భాషను పరిచయం చేయడానికి వీలుగా 'పాడుదాం' పేరుతో అభినయ గేయాలున్నవి. వీటిని పిల్లలతో పాడించాలి, అభినయం చేయించాలి. వాటిలో ఇచ్చిన ప్రశ్నల ఆధారంగా మాట్లాడించాలి. ఈ విభాగానికి 10 పీరియళ్ళు అవసరమౌతాయి. జూన్ మాసంలో వీటిని బోధించాలి.
- ❖ రెండవ విభాగంలో పిల్లలతో మాట్లాడించడం కోసం 'మాట్లాడుదాం' అనే పేరుతో నాలుగు సన్నివేశ చిత్రాలు, చిత్ర కథ ఉన్నవి. వాటిలో ఇచ్చిన ప్రశ్నల ఆధారంగా పిల్లలతో మాట్లాడించాలి. వీటిని బోధించడానికి 15 పీరియళ్ళు అవసరమౌతాయి. జూన్, జూలై మాసాల్లో వీటిని బోధించాలి. ఇవి పూర్తయ్యేసరికి పిల్లలు తమ గురించి, తమ కుటుంబం, కుటుంబ సభ్యుల గురించి, తినుబండారాలు / ఆహార పదార్థాలు, పండ్లు, పూలు, కూరగాయలు, పక్షులు, జంతువులు, ఇంటిలోని వస్తువులు మొదలగువాటి గురించి చెప్పగలగాలి.
- ❖ మూడవ విభాగం పిల్లలకు చదువడాన్ని పరిచయం చేయడానికి ఉద్దేశించినది. ఇందుకోసం 'చదువుదాం' పేరుతో బొమ్మలు-పదాలు, వర్ణమాల, పదాల జాబితాను ఇచ్చారు. వీటిని బోధించడానికి 15 పీరియళ్ళు అవసరమౌతాయి. జూలై మాసంలో వీటిని బోధించాలి. ఇందుకోసం తప్పనిసరిగా వర్ణమాల, అక్షరాలు, పదాల కార్డులను, పదజాల పట్టికలను రూపొందించుకొని పిల్లలకు భాషాక్రీడలు, కృత్యాల ద్వారా అభ్యాసం కల్పించాలి. ఇది పూర్తయ్యేసరికి పిల్లలు వర్ణమాలలోని అక్షరాలను, సరళగుణింత పదాలను చదువగలగాలి. ఆ తరువాతనే నాలుగవ విభాగాన్ని బోధించాలి.
- ❖ నాలుగవ విభాగం పిల్లలు అర్థవంతంగా చదువడం, రాయడం నేర్చుకోవడానికి ఉద్దేశించినది. దీంట్లో 15 పాఠాలున్నవి. ఇందుకోసం సరళ పదాలను రూపొందించడానికి వీలుగా దృశ్యాలతో కూడిన కీలక పదాలను ఎంపికచేసి పాఠాలుగా పొందుపరిచారు. వీటిని బోధించడానికి 80 పీరియళ్ళు అవసరమౌతాయి. వీటిని ఆగష్టు మాసం నుండి ఫిబ్రవరి మాసాంతం వరకు బోధించాలి. ఒక్కొక్క పాఠానికి సగటున 5 పీరియళ్ళు వినియోగించుకోవచ్చు.
- ❖ మొదటి పీరియడ్‌లో బొమ్మ గురించి మాట్లాడించడం. గేయాన్ని అభినయంతో పాడించడం నేర్పాలి. గేయాన్ని చార్టుపై రాసి ప్రదర్శించాలి. ప్రొజెక్టర్ ఉంటే దాని ద్వారా చూపించవచ్చు.
- ❖ రెండవ పీరియడ్‌లో గేయంలోని కీలక పదాన్ని, కీలక పదంలోని అక్షరాలను గుర్తింపచేయాలి. ఇందుకోసం గేయంతోపాటు, కీలక పదం, కీలక పదంలోని అక్షరాలకు చెందిన పదాల కార్డులు (ఫ్లాష్ కార్డులు) వినియోగించాలి. 'వినడం-మాట్లాడడం'లోని ప్రశ్నల ద్వారా పిల్లల్ని మాట్లాడించాలి. అదనపు ప్రశ్నలు కూడా అడగాలి.
- ❖ మూడవ పీరియడ్‌లో 'చదువడం' అభ్యాసాలను నల్లబల్లను ఉపయోగించి నేర్పాలి. ఆ తదుపరి పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను చేయించాలి. ఈ పీరియడ్‌లో తప్పనిసరిగా వర్ణమాలను వినియోగించాలి. ఈ పాఠంలో గుర్తించిన కీలక పదంలోని అక్షరాలను వర్ణమాలలో గుర్తింపచేయాలి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

❖ నాలుగవ పీరియడ్‌లో 'రాయడం' అభ్యాసాలు చేయించాలి. వీటిని నేర్పడానికి నల్లబల్లను ఉపయోగించాలి. రెండు గీతల మధ్యలో ఎలా రాయాలో పిల్లలకు నల్లబల్లపై రాసి చూపించాలి. విద్యార్థులను నల్లబల్లపై రాయమనాలి. ఆ తరువాత చుక్కలు కలుపుతూ రాయడం, అభ్యాసాలలో వ్యక్తిగతంగా రాయడం నేర్పాలి.

❖ ఐదవ పీరియడ్‌లో 'సృజనాత్మక' అభ్యాసాన్ని చేయించాలి. ఐతే రెండవ రోజు నుండి మొదటి ఐదు నిమిషాలు పిల్లలతో మాట్లాడించడం, గేయాన్ని పాడించి అభినయం చేయించిన తరువాతనే అభ్యాసాలను ప్రారంభించాలి.

❖ ఈ పాఠ్యపుస్తకాన్ని ఉపయోగించడం ద్వారా విద్యాసంవత్సరాంతానికి సాధించాల్సిన సామర్థ్యాల జాబితా పాఠ్యపుస్తకంలో (viii) పేజీలో ఉంది. వీటిని పిల్లలు సాధించేలా చూడాలి.

❖ ప్రారంభంలో పిల్లలు వారి మాతృభాషలో మాట్లాడుతారు. ఐతే మనం వాటిని తెలుగు భాషలో ఏమంటారో పరిచయం చేయాలి. సాధారణంగా పిల్లలు పదాలతో ప్రారంభించి క్రమంగా వాక్యాలను మాట్లాడడానికి అలవాటుపడతారు. పిల్లలు ఇలా మాట్లాడేటప్పుడు దోషాలను ఎత్తిచూపకూడదు. వారి భాషతో పోల్చి తెలుగులో ఎలా మాట్లాడాలో అర్థం చేయించాలి.

❖ తెలుగు పాఠ్యపుస్తకంతోపాటు తప్పనిసరిగా పిల్లలదగ్గర ఒక నోటు పుస్తకం కూడా ఉండాలి. ప్రతి రోజూ పిల్లలతో పదాలు రాయించాలి. ఉక్తలేఖనం చేయించాలి.

❖ నిత్యజీవితంలో వినియోగించే పదాల ఆధారంగా చదువడం, రాయడంకోసం అభ్యాసాలున్నాయి. తెలిసిన పదాలలోని అక్షరాలతోనే నూతన పదాలను చదివించడం, రాయించడానికి అభ్యాసాలు ఉన్నాయి.

❖ పాఠాలను బోధించేప్పుడు పిల్లలతో వీలైనన్ని పదాలు, వాక్యాలు చెప్పించాలి. వాటిని నల్లబల్లపై రాసి చదివించాలి.

❖ ఉపాధ్యాయులు ప్రణాళికబద్ధంగా బోధించాలి. ప్రతి పాఠానికి కింది విధంగా పాఠ్యప్రణాళిక రాయాలి.

1. పాఠంపేరు 2. అవసరమైన పీరియళ్ళ సంఖ్య 3. సాధించాల్సిన సామార్థ్యాలు 4. పీరియళ్ళ వారీ విభజన

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనా వ్యూహం | సామగ్రి / వివరాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

5. ఉపాధ్యాయుని తయారీ, అదనపు సమాచారసేకరణ 6. ఉపాధ్యాయుల ప్రతిస్పందనలు

❖ నిరంతర సమగ్ర మూల్యాంకనానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాలు ఉన్నాయి. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలుగా నిర్వహిస్తారు.

❖ మొదటి నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని మౌఖికంగా అనగా వినడం, మాట్లాడడం, వర్ణమాల, సరళ పదాలను చదువడం ఆధారంగా నిర్వహించాలి. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో భాషాసామర్థ్యాలకు చెందిన అభ్యాసాల ఆధారంగా ప్రశ్నలు రూపొందించాలి.

❖ పిల్లలకు తెలుగు భాషపైన పట్టు రావడానికి తప్పనిసరిగా వార్తాపత్రికలు, మేగజైనులు, బాలసాహిత్యం అనగా చిత్ర కథలు, కార్టూన్లు, అభినయ గేయాలు మొదలగువాటిని చదివించాలి. పిల్లలకు చదువడం రాదు అని అనుకోకూడదు. వాటిని మొదట ఉపాధ్యాయులు చదివి వినిపించాలి, అనిపించాలి, ఆ తదుపరి చదువమనాలి.



SCERT TELANGANA

## వందేమాతరం

**- బంకించంద్ర ఛటర్జీ**

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

## జాతీయ గీతం

**- రవీంద్రనాథ్ ఠాగూర్**

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

## ప్రతిజ్ఞ

**- పైడిమర్రి వేంకట సుబ్బారావు**

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**శ్రీ సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు,
ప్రా.పా. కన్నాల, మంథిని (మం), పెద్దపల్లి జిల్లా.

**గాజుల రవీందర్,** యస్.ఎ., తెలుగు,
ప్ర.ఉ.పా. కార్ఖానగడ్డ, కరీంనగర్.

**అవుసుల భానుప్రకాశ్,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా. లోనికలాన్, సంగారెడ్డి.

**డా॥ వొజ్జల శరత్‌బాబు,** యస్.ఎ., తెలుగు,
ప్ర.ఉ.పా. రాజ్‌భవన్, హైదరాబాద్.

**ఎల్.ఎం.ప్రసాద్,** భాషోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పా. హిమాయత్ నగర్, హైదరాబాద్.

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పా. చెన్నూరు, ఆదిలాబాద్.

**ఎస్. జ్యోతి,** భాషోపాధ్యాయిని,
ప్ర.ఉ.పా. టి.డి.సింగ్, హైదరాబాద్.

**డా॥ సాహెబ్ జాద విజయభాస్కర్,** భాషోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పా. చంద్రాయణగుట్ట, హైదరాబాద్.

**బెజ్జారపు వినోద్‌కుమార్,** యస్.ఎ.,
జి.ప.ఉ.పా. గాగిల్లాపూర్, బెజ్జంకి, కరీంనగర్.

**పల్లెర్ల రామమోహన రావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా. వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.

**కె.కె.వెంకటశర్మ,** భాషోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పా. మొగల్‌పుర-1, హైదరాబాదు.

**చక్రవర్తుల శ్రీనివాస్,** భాషోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా. చర్లపల్లి, వరంగల్ రూరల్.

**పల్లి మాధవి,** భాషోపాధ్యాయిని,
భారతీయ విద్యాభవన్, జూబ్లీహిల్స్, హైదరాబాద్.

**సంబరాజు రవిప్రకాశ రావు,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా. గోవిందాయపల్లె తండా, కడ్తాల్, రంగారెడ్డి.

**వురిమళ్ల సునంద,** ఉపాధ్యాయిని,
కె.వి.ఎం.జి.ప.ఉ.పా. ఆళ్ళపాడు, బోనకల్ (మం), ఖమ్మం.

**కోట సుకన్య,** ఉపాధ్యాయిని,
ప్ర.ప్రా.పా. జవహర్‌నగర్, ముషీరాబాద్-1, హైదరాబాద్.

**పసుల ప్రతాప్,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా. గిమ్మ, జైనత్, ఆదిలాబాద్.

**సనా ఫాతిమా,** ఉపాధ్యాయిని,
ఎం.ఎస్.క్రియేటివ్ స్కూల్, మలక్‌పేట, హైదరాబాద్.

---

**డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.

SCERT TELANGANA

# ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

## I. విని అర్థం చేసుకోవడం, స్వేచ్ఛగా మాట్లాడడం

- గేయాలు, కథలు విని అర్థంచేసుకోగలగాలి.
- విన్న అంశం గురించి ఎవరు? ఏమిటి? ఎక్కడ? వంటి ప్రశ్నలకు జవాబులు ఇవ్వగలగాలి.
- సూచనలు విని అర్థంచేసుకొని ఆ ప్రకారం చేయగలగాలి.
- వింటున్నప్పుడు అక్షరాలమధ్య ధ్వని భేదాలు గుర్తించగలగాలి.
- తెలిసిన, చూసిన వాటి గురించి స్వేచ్ఛగా మాట్లాడగలగాలి.
- బొమ్మల ఆధారంగా మాట్లాడగలగాలి అనగా ఎవరున్నారు? ఏం జరుగుతున్నది? ఏం చేస్తున్నారు? వంటి అంశాలు చెప్పగలగాలి.
- గేయాలను అభినయంతో పాడగలగాలి.
- తెలిసిన కథలు సొంతమాటల్లో చెప్పగలగాలి.
- వర్ణమాల, గుణింతాల పదాలు, అక్షరాలను స్పష్టోచ్చారణతో పలుకగలగాలి.

## II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం

- గేయాలు, పాటలు వంటి వాటిలో వాక్యాలు గుర్తించగలగాలి.
- ఇచ్చిన అంశంలో కీలకపదాలు, వాటిలోని అక్షరాలు గుర్తించగలగాలి.
- పదాలలోని అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టులో గుర్తించగలగాలి.
- సరళపదాలు, గుణింత పదాలు, సరళమైన వాక్యాలు ధారాళంగా, తప్పులేకుండా చదువగలగాలి.
- చదువుతున్న పదాలలో లోపించిన అక్షరాలను గుర్తించి రాయగలగాలి. బొమ్మలతో పదాలు జతచేయగలగాలి.

## III. రాయడం.

- నేర్చుకున్న అక్షరాలు ఉపయోగించి సొంతంగా పదాలు రాయగలగాలి.
- వర్ణమాల ఆధారంగా సరళపదాలు రాయగలగాలి.
- గుణింత పదాలు రాయగలగాలి.
- బొమ్మల ఆధారంగా సరళ, గుణింత పదాలు, వాక్యాలు రాయగలగాలి.
- తప్పులేకుండా, అందంగా రాయగలగాలి.
- ఉక్తలేఖనం రాయగలగాలి.

## IV. సృజనాత్మకత.

- గేయాలు అభినయంతో పాడగలగాలి.
- బొమ్మలుగీసి, రంగులువేసి పదాలు రాయగలగాలి.
- బొమ్మ ఆధారంగా వాక్యాలు / కథను / సంభాషణను ఊహించి చెప్పగలగాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



# విషయ సూచిక


| క్ర.సం. | పాఠం | నేర్చుకోవాల్సినవి | పీరియడ్ల సంఖ్య | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| I. | **పాడుదాం** | | | | |
| | 1) అమ్మ | వినడం, అర్థం | | | 2 |
| | 2) నాన్న | చేసుకోవడం, మాట్లాడడం, | 10 | జూన్ | 3 |
| | 3) మనమంతా ఒక్కటే | అభినయం చేయడం. | | | 4 |
| | 4) నీతి పద్యాలు | | | | 5 |
| II. | **మాట్లాడుదాం** | | | | |
| | 1) ఇల్లు | | | | 6 |
| | 2) అంగడి | విని అర్థం చేసుకోవడం, | 15 | జూన్ | 8 |
| | 3) అడవి | మాట్లాడడం. | | జూలై | 10 |
| | 4) చెరువు | | | | 12 |
| | 5) చిట్టిమొక్క | | | | 14 |
| III. | **చదువుదాం** | | | | |
| | i) బొమ్మలు-పదాలు | వర్ణమాల, పదాలు | 15 | జూలై | 16 |
| | ii) వర్ణమాల | చదువడం, అక్షరాలు | | | 18 |
| | iii) పదాలు | గుర్తించడం | | | 19 |
| IV. | **చదువడం – రాయడం** | | | | |
| 1. | అరక | అ, ర, క | 5 | ఆగష్టు | 23 |
| 2. | కమలం | క, మ, ల, ం | 5 | ఆగష్టు | 27 |
| 3. | ఈక | ఈ | 5 | ఆగష్టు | 31 |
| 4. | పడవ | ప, డ, వ, ఊ, య | 5 | సెప్టెంబరు | 35 |
| 5. | శనగ | శ, న, గ, జ | 5 | సెప్టెంబరు | 39 |
| 6. | తబల | త, బ | 5 | అక్టోబరు | 43 |
| 7. | చదరంగం ఆట | చ, ద, ఆ, ట | 5 | నవంబరు | 47 |
| 8. | హంస | హ, స, ణ, ష, ళ, క్ష | 5 | నవంబరు | 51 |
| 9. | రంజాన్ | ా, ్ | 5 | నవంబరు | 55 |
| 10. | అంగూరు పండు | ు, ూ, ఇ, ఉ, ఎ, ఏ, ఐ | 5 | డిసెంబరు | 60 |
| 11. | మూసీనది | ి, ీ, ఒ, ఓ, ఔ | 5 | డిసెంబరు | 65 |
| 12. | గండిపేట చెరువు | ె, ే | 5 | జనవరి | 70 |
| 13. | గోలకొండ కోట | ొ, ో | 5 | జనవరి | 75 |
| 14. | గౌతమి సైకిలు | ై, ౌ | 5 | ఫిబ్రవరి | 79 |
| 15. | మహాప్రాణాలు | ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ | 10 | ఫిబ్రవరి | 83 |


SCERT TELANGANA









# I. పాడుదాం

## 1) అమ్మ



అమ్మ వంటి దైవము లేనే లేదు
అమ్మకు ఏదీ సరికానే కాదు

అమ్మ చూపు చల్లన, అమ్మ చేయి చల్లన
అంతులేని ప్రేమ పంచు అమ్మ మనసు చల్లన
అమ్మకు దండం పెడితే అంతా శుభమే
అమ్మ దీవెనలు ఉంటే అన్నిట జయమే

అమ్మ ఈయకుంటే మనకు జన్మ ఉన్నదా?
అమ్మ చేయకుంటే మనకు బతుకు ఉన్నదా?
అమ్మ తోడుంటే ప్రతిరోజూ పండుగే
అమ్మను పట్టించుకోక బతికున్నా దండుగే

**మాట్లాడండి :-**

1) మీ అమ్మ పేరేమిటి?
2) మీ అమ్మ ఏం చేస్తుంది?
3) మీ అమ్మ అంటే ఎందుకిష్టం?

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# 2) నాన్న

పాలు తేనె వెన్న కన్న
నాన్న మనసు మిన్న
నాన్నతోటి సరిరావు
సంపదలెన్నున్నా

జీవితాన్ని చెప్పును
సమస్యలను విప్పును
చిరునవ్వుల చిందిస్తూ
ప్రేమనెంతో గుప్పును

ఆశలన్ని పండును
సంతోషమె ఉండును
నాన్నచేతినందుకొంటె
ధైర్యమెంతొ నిండును



**మాట్లాడండి :-**

1) మీ నాన్న పేరు ఏమిటి?
2) మీ నాన్న ఏం చేస్తాడు?
3) మీ నాన్న అంటే నీకు ఎందుకిష్టం?

SCERT TELANGANA

# 3) మనమంతా ఒక్కటే

మనమంతా ఒక్కటే
మనమంతా ఒక్కటే
మన రంగులు వేరైనా
మన భాషలు వేరైనా
మన మతాలు వేరైనా
మన కులాలు వేరైనా
మన వేషాలు వేరైనా
మన రక్తం ఒక్కటే
మనమంతా ఒక్కటే
కలిసీమెలిసీ మనమందరం
కలకాలం జీవించాలి
సంఘశక్తిని చాటాలి
దేశగౌరవం పెంచాలి



**మాట్లాడండి :-**

1) మనమంతా ఎందుకు ఒక్కటిగా ఉండాలి?
2) మనం ఎలా జీవించాలి?
3) మనది ఏ దేశం? దేశ గౌరవం పెంచడానికి ఏం చేయాలి?

SCERT TELANGANA



# 4) నీతి పద్యాలు



★ తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!



★ కష్టపెట్టబోకు కన్నతల్లి మనసు
నష్టపెట్టబోకు నాన్న పనులు
తల్లిదండ్రులన్న దైవ సన్నిభులురా
లలిత సుగుణజాల తెలుగుబాల!

★ బలవంతుడ నాకేమని
పలువురతో నిగ్రహించి పలుకుట మేలా?
బలవంతమైన సర్పము
చలిచీమల చేతజిక్కి చావదె సుమతీ!





★ అనగననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ!

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

# II. మాట్లాడుదాం



## 1) ఇల్లు



**మాట్లాడండి :**

- బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
- వారు ఏం చేస్తున్నారు?
- మీ ఇంట్లో ఎవరెవరు ఉన్నారు? వారు ఏం చేస్తారు?
- బొమ్మలో ఇంకా ఏమేమి కనిపిస్తున్నవి?
- బొమ్మలో ఉన్నవాటిలో మీ ఇంట్లో ఏమేమి ఉన్నవి?
- బొమ్మలో లేనివి మీ ఇంట్లో ఏమేమి ఉన్నవి?

SCERT TELANGANA

# 2) అంగడి



**మాట్లాడండి :**

- బొమ్మలో ఎవరెవరు ఏమేమి చేస్తున్నారు?
- అంగడిలో ఏమేమి ఉన్నవి?
- అంగడిలో ఇంకా ఏమేమి దొరుకుతవి?
- మీకు తెలిసిన పండ్లు, పూలు, కూరగాయల పేర్లు చెప్పండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



# 3) అడవి



మాట్లాడండి :

- బొమ్మలో ఏమేమి కనిపిస్తున్నవి?
- ఆ జంతువులన్నీ ఎక్కడ ఉన్నవి? ఏం చేస్తున్నవి?
- మీకు తెలిసిన మరికొన్ని జంతువులు, పక్షుల పేర్లు చెప్పండి. వాటి గురించి మాట్లాడండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

# 4) చెరువు




SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



మాట్లాడండి :

- బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
- వాళ్ళు ఏం చేస్తున్నారు?
- నీకు ఏ ఆటలంటే ఇష్టం?
- బొమ్మలో ఇంకా ఏమేమి కనిపిస్తున్నవి?
- వాటి గురించి మాట్లాడండి.

SCERT TELANGANA

# 5) చిట్టిమొక్క

బొమ్మలు చూసి కథ ఊహించి చెప్పండి.

1



2



SCERT TELANGANA







**మాట్లాడండి :**

- నీకు ఏఏ మొక్కలంటే ఇష్టం?
- నీవు మొక్కలను పెంచడానికి ఏం చేస్తావు?
- మొక్కలను ఎందుకు పెంచాలి?

SCERT TELANGANA

# III. చదువుదాం 1. బొమ్మలు-పదాలు

కింది బొమ్మలు చూడండి. వాటి పేర్లు చెప్పండి. ఈ బొమ్మల గురించి మాట్లాడండి.


అరక


కమలం


ఈక


పడవ


శనగ


తబల


చదరంగం ఆట


హంస


రంజాన్


అంగూరు పండు


మూసీనది


గండిపేట చెరువు

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

ఇంతకు ముందు బొమ్మల్లో వీటిలో ఏవి ఉన్నవో వెతకండి.


గోలకొండ కోట


గౌతమి సైకిలు


శంఖం


మేఘం


పింఛం


ఝషం


కంఠం


ఢంక


రథం


ధనం


ఫలం


భవనం



SCERT TELANGANA

# 2. వర్ణమాల

కింది వర్ణమాలను చూడండి. అక్షరాలను చదువండి.

**అచ్చులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | |

**హల్లులు**

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

- ముందు పాఠంలోని 'బొమ్మలు పదాల'లోని అక్షరాలను వర్ణమాలలో చూపండి.
  ఉదా : 'అరక'లో అ, ర, క వర్ణమాలలో ఎక్కడ ఉన్నవి?

SCERT TELANGANA



# 3. పదాలు

అ) కింది పదాలను చూడండి. వీటిలోని గులాబి రంగు అక్షరాలను వర్ణమాలలో చూపండి.

| | | | |
|---|---|---|---|
| అల | ఎద | కళ | జలం |
| అర | ఏక | కథ | ఝషం |
| ఆట | ఏల | ఖరం | ఝర |
| ఆన | ఐన | ఖగం | టంకం |
| ఇల | ఒర | గద | ఠవర |
| ఇక | ఒక | గంప | డంబం |
| ఈగ | ఓడ | ఘటం | ఢంక |
| ఈల | ఓర | ఘనం | తబల |
| ఉమ | ఔర | చదరం | తడక |
| ఉష | ఔదల | చలం | దవడ |
| ఊడ | అంబ | ఛందం | దండ |
| ఊట | అండ | జడ | ధనం |
| ఎర | కల | జత | ధర |

SCERT TELANGANA











| | | | |
|---|---|---|---|
| నగ | యవన | సంత | తళతళ |
| నవల | రథం | హలం | పాపజడ |
| పడవ | రజతం | హంస | కరకర |
| పలక | లవణం | కళ | లబలబ |
| ఫలం | లవంగం | క్షమ | దబదబ |
| బలం | వనం | క్షణం | తహతహ |
| బలపం | వరం | ఉమజడ | చకచక |
| భజన | శరం | చదరంగం | గలగల |
| భవనం | శనగ | కలవరం | పకపక |
| మర | షండం | టపటప | తలగడ |
| మంచం | షడంగం | కలకల | మకరందం |
| యమ | సవరం | జలజల | నందనవనం |

అమలపలక ఊదల ఊయల

మనం ఆడగలం మనం చదవగలం

SCERT TELANGANA





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20





ఆ) కింది పదాలలోని మొదటి అక్షరాన్ని ఎలా పలుకుతారు. ఆ శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలను చెప్పండి.

| | | |
|---|---|---|
| అరక | – | ' అ ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| | | ' ర ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| | | ' క ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| కమలం | – | ' మ ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| | | ' ల ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| ఈక | – | ' ఈ ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| పడవ | – | ' ప ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| | | ' డ ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| | | ' వ ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| శనగ | – | ' శ ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| | | ' న ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| | | ' గ ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| తబల | – | ' త ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| | | ' బ ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| చదరంగం ఆట | – | ' చ ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| | | ' ద ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| | | ' ఆ ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |
| హంస | – | ' హ ' శబ్దంతో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి. |

SCERT TELANGANA

**ఇ) కింది పదాలలలో చివరి అక్షరాన్ని ఎలా పలుకుతారు.**

**అరక** – పదంలో ' క ' చివరగా వచ్చే మరికొన్ని పదాలు చెప్పండి.

**పడవ** – పదంలో ' వ ' చివరగా వచ్చే మరికొన్ని పదాలు చెప్పండి.

**హంస** – పదంలో ' స ' చివరగా వచ్చే మరికొన్ని పదాలు చెప్పండి.

**ఆట** – పదంలో ' ట ' చివరగా వచ్చే మరికొన్ని పదాలు చెప్పండి.

**ఈ) 'అచ్చులు – గుర్తులు' చూడండి. పదాలు చదువండి. గులాబి రంగు అక్షరాలను చెప్పండి.**

| | | | | |
|---|---|---|---|---|
| అ | ✓ | గద | తడక | పడవ |
| ఆ | ా | జామ | తాత | పాప |
| ఇ | ి | గిలక | మిరప | కిటికి |
| ఈ | ీ | పీట | తీగ | మీగడ |
| ఉ | ు | మునగ | పులుపు | గురువు |
| ఊ | ూ | కూర | మూట | పూజ |
| ఎ | ె | నెల | మెడ | గెల |
| ఏ | ే | నేల | చేప | మేత |
| ఐ | ై | పైస | రైతు | మైలు |
| ఒ | ొ | దొర | మొసలి | పొగ |
| ఓ | ో | తోట | గోడ | మోత |
| ఔ | ౌ | పౌడరు | నౌకరు | తౌడు |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# 1. అరక



అరక అరక ఇది మన అరక
కలపతో చేసిన చక్కని అరక
పొలమును చక్కగ దున్నే అరక
మిట్టను, మెట్టను దున్నే అరక
రైతుకు అండగ ఉండే అరక
అరక అరక ఇది మన అరక



# I వినండి - మాట్లాడండి

అ) పాఠం బొమ్మలో ఎవరెవరు ఉన్నారు? ఇంకా ఏమేమి ఉన్నవి?

ఆ) వారు ఏంచేస్తున్నారు?

# II చదువండి

అ) గేయంలో 'అరక' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఆ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలను చదువండి. ఈ అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.




ఇ) 'అరక' లో ఎన్ని అక్షరాలు ఉన్నవి? 1వ అక్షరం ఏది? 2వ అక్షరం ఏది? 3వ అక్షరం ఏది?

1, 2 అక్షరాలు కలిపి చదువండి.

3, 2, 3 అక్షరాలు కలిపి చదువండి.

3, 2  3, 2 అక్షరాలను వరుసగా చదువండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

ఈ) కింది బొమ్మలు చూడండి వీటిలో 'అ', 'ర', 'క' శబ్దాలతో మొదలయ్యే బొమ్మలను అక్షరాలలో జతపరచండి.



ర



అ



క



ర



క

## III రాయండి



ఆ) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.

అ ర క



SCERT TELANGANA

ఆ) కింది అక్షరాలను చుక్కలు కలుపుతూ రాయండి.

అ ర క

ఇ) కింది పదాలను చూసి రాయండి.

అర    కరక    కరకర

## IV సృజనాత్మకత

అ) గేయాన్ని అభినయంతో పాడండి.

ఆ) కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేసి దాని పేరు రాయండి.



SCERT TELANGANA

# 2. కమలం



మా ఊరి చెరువులో
విరిసింది **కమలం**
సూర్యుని రాకతో
మురిసింది **కమలం**
తన రేకులను విప్పి
మెరిసింది **కమలం**

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి

అ) పాఠం బొమ్మలో ఏమేం కనిపిస్తున్నవి? వాటి గురించి చెప్పండి.

ఆ) 'కమలం' ఏ రంగులో ఉంటుంది? మరికొన్ని రంగురంగుల పూలపేర్లు చెప్పండి.

# II చదువండి

అ) గేయంలో "కమలం" పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఆ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



కమలం

| క | మ | లం |
|---|---|---|

క   మ   లం

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

ఇ) కింది అక్షరాలను చదువండి.

| ర | మ | క | ల | ం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

4వ అక్షరం ఏమిటి?

3, 4 అక్షరాలు కలిపి చదువండి.

2, 1 అక్షరాలు కలిపి చదువండి.

4, 5, 3 అక్షరాలు కలిపి చదువండి.

2, 1, 3 అక్షరాలు కలిపి చదువండి.

ఈ) కింది పదాలను చదువండి.

| | | | |
|---|---|---|---|
| అర | అమల | కరం | మరల |
| అల | కమల | రకం | కలకల |
| కల | కలం | మరక | అంకం |
| రమ | లంక | అలక | కమలం |

## III రాయండి



అ) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.

క మ ల ం

ఆ) కింది అక్షరాలను చుక్కలు కలుపుతూ రాయండి.

క మ ల ం



SCERT TELANGANA

ఆ) కింది పదాలను చూసి అందంగా రాయండి.

కలం మరక కమలం

## IV సృజనాత్మకత



కింది బొమ్మను చూడండి. మీరూ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT TELANGANA

# 3. ఈక



రంగు రంగుల ఈక
రమ్యమైన ఈక
నెమలి ఇచ్చిన ఈక
నాకు నచ్చిన ఈక
పుస్తకంలో దాచుకొని
మురిసిపోయె ఈక

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి

అ) పొలం బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?

ఆ) వారు ఏం చేస్తున్నారు?

ఇ) నెమలి ఈకలతో ఏం చేస్తారు?



# II చదువండి

అ) గేయంలో 'ఈక' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఆ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలను చదువండి.



ఈక

| ఈ | క |
|---|---|

| ఈ | క |
|---|---|

ఇ) ఇప్పటి వరకు మీరు నేర్చుకున్న అక్షరాలు ఏవి? వాటిని వర్ణమాలలో గుర్తించండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

ఈ) కింది బొమ్మలు చూడండి. వీటిలో 'ఈ' తో మొదలయ్యే బొమ్మలు ఏవి?
















## III రాయండి



అ) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి. తరువాత చుక్కలు కలుపుతూ రాయండి.



SCERT TELANGANA

ఆ) కింది పదాలను గీతల్లో అందంగా రాయండి.

| ఈక | ఈల | ఈత |
|---|---|---|

## IV సృజనాత్మకత

కింది బొమ్మను గీసి రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# 4. పడవ



అలలపై సాగింది - అందాల పడవ
పెండ్లి సందడినెంతో - పెంచింది పడవ
పడవ నడిపేవాని - పాటలోని లయకు
అలలతో జతగూడి - ఊగింది పడవ
ఊరి వారందరిని - ఊరించి ఊరించి
నయముగా గట్టుకు - చేరింది పడవ





# I వినండి - మాట్లాడండి



అ) పాఠం బొమ్మలో ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి.

ఆ) పడవ కాకుండా ఇంకా వేటిలో ప్రయాణం చేస్తాము?



# II చదువండి



అ) కింది అక్షరాలను పాఠంలో గుర్తించండి. వాటికి '◯' చుట్టండి.

ప, డ, వ, ఊ, య

ఆ) కింది బొమ్మలను చూడండి. పదాన్ని చదువండి. వాటిలోని అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.



పడవ

ప డ వ

ప డ వ



ఊయల

ఊ య ల

ఊ య ల



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఇ) కింది గళ్ళలోని అక్షరాలను చదువండి. ఆ అక్షరాలతో ఏర్పడే పదాలను చెప్పండి.

| ఊ | య | ల | ప | డ | వ |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

4వ అక్షరం ఏమిటి?

5వ అక్షరం ఏమిటి?

6వ అక్షరం ఏమిటి?

6, 5 అక్షరాలు కలిపి చదువండి.

6, 3 అక్షరాలు కలిపి చదువండి.

1, 5 అక్షరాలు కలిపి చదువండి.

ఈ) కింది పదాలను చదువండి.

| | | |
|---|---|---|
| ఊడ | పడక | కలప |
| ఊక | రయం | పలకడం |
| కంప | కడవ | కరవడం |
| వడ | కడప | అరవడం |
| లయ | పడవ | కలవడం |
| వరం | పడమర | పకపక |

## III రాయండి



అ) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఊ | య | ప | డ | వ |

SCERT TELANGANA

ఆ) కింది అక్షరాలను చుక్కలు కలుపుతూ రాయండి.



ఇ) కింది పదాలను గీతల్లో అందంగా రాయండి.

ఊయల  పడవ

## IV సృజనాత్మకత



అ) పాఠం గేయాన్ని అభినయంతో పాడండి.

ఆ) కాగితం పడవ తయారుచేసి ఇక్కడ అతికించండి. దానికి మీకు నచ్చిన పేరుపెట్టండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 5. శనగ

శనగల బండి చూశాను
శనగలు చాలా కొన్నాను
జలజ శనగలు అడిగింది
కొన్నే శనగలు పెట్టాను
నేనే ఎక్కువ తిన్నాను
కడుపులో నొప్పి వచ్చింది
అమ్మ మందు ఇచ్చింది
కడుపులో నొప్పి తగ్గింది



SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) గేయం బొమ్మను చూడండి. మాట్లాడండి.

ఇ) బండ్లపై ఇంకా ఏమేమి అమ్ముతారు?

ఈ) శనగలతో ఏమేమి వండుతారు?

## II చదువండి

అ) గేయంలో 'శనగ', 'జలజ' పదాలను గుర్తించి '◯' చుట్టండి.

ఆ) కింది బొమ్మలకు చెందిన పదాలను చదువండి. వాటిలోని అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.



శనగ

| శ | న | గ |

శ న గ



జడ

| జ | డ |

జ డ

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

ఇ) కింది గళ్ళలో ఉన్న అక్షరాలను చదువండి. ఆ అక్షరాలతో ఏర్పడే పదాలు చెప్పండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| జ | న | క | వ | ం | శ |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

6వ అక్షరం ఏమిటి?

1, 2, 5 అక్షరాలు కలిపి చదువండి.

4, 2, 1 అక్షరాలు కలిపి చదువండి.

3, 4, 2, 5 అక్షరాలు కలిపి చదువండి.

1, 2, 2, 5 అక్షరాలు కలిపి చదువండి.

ఈ) కింది పదాలను చదువండి.

| | | | | |
|---|---|---|---|---|
| నగ | నరం | జలం | వనం | జనం |
| జమ | శంకరం | పంకజం | గండం | పండగ |
| ఈశ | వంశం | ఊగడం | పవనం | గమనం |
| గయ | పయనం | నగరం | కలశం | మలగడం |
| పరవశం | కవనం | శయనం | జయం | అలగడం |
| జరపడం | నడవడం | నరకం | పంజరం | ఊడవడం |

ఉ) పై పదాలలో ఏ అక్షరం ఎక్కువ సార్లు వచ్చింది? ఏ అక్షరం తక్కువ సార్లు వచ్చింది?

SCERT TELANGANA

# III రాయండి

అ) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.

శ  వ  గ  జ

ఆ) కింది అక్షరాలను చుక్కలు కలుపుతూ రాయండి.

శ  వ  గ  జ

ఆ) కింది పదాలను గీతల్లో అందంగా రాయండి.

శనగ  జలజ  జడ

# IV సృజనాత్మకత

కింది బొమ్మను చూడండి. బొమ్మలో పిల్లలు ఏం మాట్లాడుకుంటున్నారో సంభాషణ ఊహించి చెప్పండి.





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 6. తబల



తబల తబల తబల

తాళం వేసే తబల

తకిట తకిటయని మోగే తబల

తరికిట యంటూ సాగే తబల

పాటకు తోడుగ వచ్చే తబల

ఆటకు అందమునిచ్చే తబల



SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి



అ) పాఠం బొమ్మలోని వారు ఏం చేస్తున్నారు?

ఆ) మీకు తెలిసిన వాయిద్యాల పేర్లు చెప్పండి.

ఇ) మీకు ఏ వాయిద్యమంటే ఇష్టం? ఎందుకు?

# II చదువండి

అ) గేయంలో 'తబల' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఆ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలను చదువండి.



తబల

| త | బ | ల |
|---|---|---|

త బ ల

ఇ) ఇప్పటి వరకు మీరు నేర్చుకున్న అక్షరాలను వర్ణమాలలో చూపండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



ఈ) కింది పదాలను చదువండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఈత | తడక | బతకడం | తలగడ | తపన |
| జత | నలత | లత కలం | అంబరం | గతం |
| ఊత | బలగం | కనబడడం | సంతకం | తరంగం |
| తల | అబల | అవతల | పంతం | తగరం |
| తరం | గబగబ | అజంత | తగలడం | కమతం |
| జనత | బలపం | శతకం | అంతరం | మమత |

## III రాయండి



అ) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి, తరువాత చుక్కలు కలుపుతూ రాయండి.

త

బ

ఆ) కింది పదాలను గీతల్లో అందంగా రాయండి.

తబల లతజడ బలపం

SCERT TELANGANA

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20







ఇ) బొమ్మలను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

